# ఆమె కోరికలోని నిజాయితీని అతనెలా గ్రహించాడు?

ఎస్. శ్రీనివాసులు కథ

# ఆంతర్యం

నీవు నాకుకావాలి

... (మౌనం)

నిన్ను నేను కోరుకుంటున్నాను

అంటే?

నీతో నేను...

ఊ చెప్పండి

కలవాలనుకుంటున్నాను.

ఎలా?

అదే

అదే అంటే ఏంటి

అదే నీవూ, నేనూ

ఆ నేనూ, నీవూ

అదే నీలో నేను, నాలో నీవు...

ఊ

ఐక్యం కావాలని

నన్ను అనుభవించాలని ఉందంటావు

ఊ ఆ కాదు కాదు ఇద్దరమూ ఆ అనుభవాన్ని కలిపి ఆనందిద్దామని అంటున్నాను

(మౌనం)

పలకవా

కోపమా

నిజం చెప్పు నీకిష్టంలేదా

ప్లీజ్... సమాధానం చెప్పు ... శిశిరా

ఏమని చెప్పను. చెప్తే నన్ను అర్థం చేసుకోగల సహృదయం నీకుందా

శిశిరా, ఇదేనా నన్ను అర్థం చేసుకున్నది.

లేదు హేమంత్. నాకు తెలుసు నీ హృదయం. కానీ...

కానీ లేదు అణా లేదు విషయం చెప్పు...



మనసారా?
అంతేకాదు. ప్రాణంలో ప్రాణంగా.
నీ ప్రాణంపైన నీకు తీపి లేదనుకో
అయితే

నీవు నన్ను ప్రేమిస్తున్నావుకదూ
అవును
ఏవిధంగా ప్రేమిస్తున్నావు
అంటే

అప్పుడు నాపై నీ ప్రేమకు విలువ లేనట్లేకదా.

నీవు చాలా తమాషాగా మాట్లాడతావు శిశిరా, నిన్ను చాలా స్వచ్ఛంగా ప్రేమిస్తున్నాను సరేనా!

ప్రేమేనా ఇంకా ఏమైనా

పెళ్ళి చేసుకోవాలని అనుకుంటున్నాను.

అలాంటప్పుడు పెళ్ళయ్యేవరకు ఆగలేవా

పెళ్ళి చేసుకుంటేనేనా కలవాల్సింది.

కాదనుకో.

మరి. అభ్యంతరమెందుకు.

నీ మాయమాటలకే.

ఏమిటి నీవంటున్నది.

అవును. నన్ను. అనుభవించాలన్న నీ బలీయమైన కోరికే నీతో అబద్ధాలు చెప్పిస్తుంది.

నిన్ను నేను ప్రేమించే మాట అబద్ధమంటావా? పెళ్ళిచేసుకోవాలన్నది అబద్ధమంటావా?

నిజమని నమ్మమంటావా.

నీవు నమ్మినా నమ్మకపోయినా నామనసు నిన్ను ప్రేమిస్తున్నది నిజం. అంతేకాదు. నీవు ఎంతకాలం దూరంగా వుండమన్నా వుంటాను. పెళ్ళిచేసుకునేవరకు నిన్ను తాకకుండా వుండమని నీవు శాసిస్తే అదే రాజశాసనంగా భావిస్తాను. జవదాటను.

ఆవేశపడవద్దు.

ఆవేశం కాదు. ఆవేదన. గుండె పొరలలో పెల్లుబికిన ఘోష.

హేమంత్ నిన్ను పూర్తిగా విశ్వసిస్తున్నాను.

శిశిరా ఆ మాట చాలు నా మనసున పన్నీటి జల్లు కురిపించే ఆ అమృతవాక్కు ఒక్కటి చాలు నీకొరకు నేను బ్రతికి వుండడానికి.

ప్లీజ్ హేమంత్. అంత బరువైన మాటలు మాట్లాడకు.

నిజం శిశిరా. నిన్ను ఎంతో గాఢంగా ప్రేమిస్తున్నాను. ఈ రోజు నీవు నా కళ్ళకు రతీదేవిలా కన్పించడంవల్ల నాలో మన్మధ సెగలు రేగి నిన్ను ఆ కోరిక కోరాను. నన్ను మన్నించు శిశిరా మన్నించు.

నిన్ను క్షమించనుగాక క్షమించను.

ఏమన్నావు.

అవును మళ్ళీ అదే అంటాను. నీవు నన్ను కోరావే. ఆ కోరడం కాస్త ఆలస్యం అయివుంటే నేనే నిన్ను కోరాలనుకున్నాను. ఏది ఏమైనా ఈ రోజు నీతో కలసి ఆనందపుటంచులు తాకాలనుకున్నాను. అంతేకాదు. నేను నిన్ను పెళ్ళిచేసుకోవాలనుకోలేదు. కేవలం శారీరక సుఖాన్ని మాత్రమే నీనుండి కోరుతున్నాను. కోరికలతో వేడెక్కిన నా శరీరాన్ని చల్లబరచడానికే నీతో సాన్నిహిత్యాన్ని పెంచుకున్నాను.

శిశిరా, చాలించు. ఏం మాట్లాడుతున్నావో తెలుసా.

బాగా తెలుసు. చెప్పేది పూర్తిగా విను. ఎన్నో ఏళ్ళనుండి నీలో పురుషుణ్ణి చూచిన క్షణాన ఎదపొంగి, అణువణువు మదనతాపంతో తాళలేకపోతున్నాను. ఇన్ని ఏళ్ళుగా ఎంత నిగ్రహం పాటించావో తెలుసా. సభ్యత, సంస్కారం ముసుగులో కోరికలు దాచుకుని మానసిక వ్యభిచారం చేశాను. పరువు

ప్రతిష్ఠలకు, సమాజానికి నా పెద్దలకు భయపడి ఇన్నాళ్ళూ ఇలాగే వున్నాను. ఇక పెళ్ళయ్యేవరకు ఆగలేను. పెళ్ళి చేయమని తల్లిదండ్రులకు చెప్పలేను. నీవు మా ఇంటి దగ్గరలో చేరిన తరువాత, నిన్ను చూశాక నా ఆలోచనలకు కార్యరూపం ఇవ్వదలిచాను. ముద్దపప్పులా, అమాయకంగా ఉన్న నిన్ను చూసి నన్ను ఆకర్షించాలని ప్రయత్నించాను

సహజమైన పురుష బలహీనతవలన నీవు తేలికగా నా వలలో పడ్డావు. అంతేకాదు. నీతో అయితే రహస్యంగా కలవడానికి అవకాశం వుంది. అందుకు తగిన మార్గాలు న్నాయి. అందుకే రెచ్చగొట్టాలని ప్రయత్నించాను. నీవు రెచ్చిపోయినట్లే వుండేవాడివి. కాని నీకు నాకంటే భయం ఎక్కువనుకుంటూ. కళ్ళు కళ్ళు కలిసేవి. కళ్ళలో మెరుపులు మెరిసేవి. కళ్ళతో మాట్లాడుకునేవాళ్ళం. కాని క్రియ శూన్యం. అంతవరకే వచ్చి ఆగేవాళ్ళం. ఎన్నిసార్లు ఎదురయ్యాము దగ్గరగా వచ్చాము. నీవు చేయి చాస్తావని ఎదురుచూశాను. నన్ను ఎత్తుకొని వెళ్ళేవానిలా కామవాంఛతో కనబడేవానివి. కాని, నీవు అధైర్యంతో అడుగు వెనక్కి వేస్తున్నావు. ఇన్నాళ్ళకి ధైర్యంతో మనసువిప్పి నా కోరిక చెప్పడానికి అందరి కళ్ళూ కప్పి నీ గదికి నేనే వచ్చాను. నీకు ఇప్పుడు పూర్తి ధైర్యం వచ్చింది. నన్ను ఏం చేసినా, ఆ విషయం బయటపడినా నేనే నీ దగ్గరికి వచ్చాను కాబట్టి లోకులు నన్నే నిందిస్తారు. నీకేం భయంలేదు అన్న ధీమాతో ఇప్పుడు, ఇప్పుడు నీవు నన్ను కలవాలని చెప్తున్నావు.

శిశిరా క్షమించు. నీవు చెప్పింది నూటికి నూరుపాళ్ళు నిజం. నీ మానసిక విశ్లేషణకు జోహార్లు. భయంతోనే నీ దగ్గరికి రాలేకపోయాను. కాని నిన్ను ప్రేమిస్తున్నమాట నిజం. అతి చేరువలో వున్నందుకు కోరిక బుస విప్పి అలా అడిగాను.

శారీరక బంధం వేరు. ఒక అమ్మాయి, ఒక అబ్బాయి పరస్పర ఆకర్షణకు గురై ఒకరికొకరు అందకుండా ఉన్నపుడు వాళ్ళలో ప్రేమ



జనించి (ముందుగా స్నేహరూపంలో) ఇరువురిని కలిపి ఎన్నో, ఎన్నెన్నో మధురమైన ఊసులు మాట్లాడుకునేలా, ఆ మాటలలోనే జీవిత మాధుర్యాన్నంతా గ్రోచేలా చేస్తుంది. అలా ప్రేమ అభివృద్ధి అవుతుంది. పెళ్ళనేది ఆ తర్వాత తాళితో ముడివడి ఇష్టమున్నా లేకపోయినా కలిసి జీవించాల్సి రావడం పెళ్ళి. కేవలం శారీరక అందాన్ని ప్రేమించి ఆకర్షింపబడినపుడు వాళ్ళిద్దరిమధ్య దూరం తక్కువై మమేకమైపోతారు. ఇప్పుడు చెప్పు. నేను నిన్ను ప్రేమిస్తున్నానా?

లేదు నా మగతనాన్ని ప్రేమిస్తున్నావుకాని నన్ను ప్రేమించలేదు. అందుకు విచారిస్తున్నాను.

పిచ్చివాడా, ఏ రెండుజీవులైనా తమకు లేనివాటిని, అది కలిగివున్నవారిని కోరుకుంటాయి.

ఏమో, ఏది ఏమైనా నీ అభిప్రాయం నాకు నచ్చలేదు.

అయితే మనమధ్య బంధం శాశ్వతం కావాలంటావా?

అవును

అయితే నీ కోరిక తీర్చుకోవా?

కోరిక కోరిన నన్నే ఆలోచనలోకి దించావు నేను చెప్పవలసిన మాటలు నీవు చెప్పావు. చాలా విచిత్రంగా వుంది.

చూడు హేమంత్. పురుషాధిక్యత కలిగిన ఈ సమాజంలో స్త్రీకి ఇలాంటి ఆలోచన రావడం చాలా తప్పు. వచ్చినా బహిర్గతం కారాదు. అలాంటివారిని ఏ పురుషుడూ సహించడు. అంతేకాదు. బహుశా నీకు ఈపాటికే తలతిరుగుతూ వుంటుందికదూ.

అవును. ఇంకాసేపు నీ మాటలు వింటూ కూర్చుంటే ఏకంగా మూర్ఛపోయినా ఆశ్చర్యం లేదు.

ఏం భయపడుతున్నావా.

భయమెందుకు. నీ వింత ప్రవర్తనకు సిగ్గుపడుతున్నాను.

సిగ్గుపడవలసిన తప్పు నేనేమీ చేయలేదు. ఈ మాటలు చెప్పకుండా దాచివుంటే నీ కోరిక యదేచ్ఛగా తీర్చుకునేవాడివి. ఆ తర్వాత నీ తల్లిదండ్రులో లేదా మంచాన పడిన నీ బామ్మో బలవంతం చేశారని వేరే అమ్మాయి మెళ్ళో తాళిగట్టేవాడివి. కాని ఇప్పుడు నా ముందు పురుషునిగా నీ అహం అడ్డు వస్తుంది.

అంటే నేను నిన్ను మోసం చేసి వుండువంటావా. చెయ్యకపోవచ్చుకాని, గ్యారంటీ మాత్రం లేదు.

ప్లీజ్ అలా మాట్లాడవద్దు. దయచేసి వెళ్ళిపో.

అయితే నా కోర్కె తీర్చనంటావా.

పిచ్చి శిశిరా కామంతో కళ్ళు మూసుకుపోయిన నీకు మనిషి వ్యక్తిత్వం ఎలా అవగమవుతుంది. క్షణికమైన బలహీనతకు లోబడి నేను నిన్ను కోరిన మాట వాస్తవమే. పెళ్ళయ్యేవరకు పవిత్రంగా వుండాలని కోరుకున్నాను. కానీ నీతో నా జీవితం పంచుకోవాలని నిర్ణయించుకున్నాను. కనుకే నిన్ను అలా కోరాను. అయినా అది తప్పే. అందుకే మన్నించమన్నాను. నీవు నన్ను పెళ్ళాడడానికి సుముఖంగా లేవు. అందుకే

తిరస్కరిస్తున్నాను. వెళ్ళిపో, ప్లీజ్ ఒకే స్త్రీతో జీవితం పంచుకోవాలని అనుకున్నానే గాని, పెళ్ళికిముందు ఒకరితో, పెళ్ళయ్యాక ఇంకొకరితో వుండాలనుకోలేదు.

చూడు హేమంత్. నాకూ చెడాలని లేదు. ఆ అనుభవం కావాలనుకున్నాను అంతే. అయినా నేనే నిన్ను కోరి వచ్చానుకాని, నీ తప్పేమీ లేదుకదా పెళ్ళయ్యాక పవిత్రంగా వుంటేచాలు. ప్లీజ్ నన్ను కరుణించు.

సారీ శిశిరా కాబోయే భార్యకు అన్యాయం చేయలేను. ఆమె పవిత్రంగా వుండాలని కోరుకునే నాకు నేను అపవిత్రం కావడం ఇష్టంలేదు.

కోరిక తీర్చుకోవడానికి నీవు వచ్చావుకాని జీవిత భాగస్వామిగా పేదవాడివైన నీవు నా కలల పంటలు తీర్చలేవని, నాకు తగిన జోడు సరికానని ఇన్నాళ్ళూ వెర్రిగా ఆలోచించాను. కాని హిమవన్నగమంటి నీ ఉన్నత ఆశయాలకు, ఆదర్శాలకు లొంగిపోతున్నాను. నిన్ను వివాహం చేసుకుంటాను అనుమతిస్తావా.

(మౌనం)

ప్లీజ్ హేమంత్ నన్ను స్వీకరించలేవా.

చూడు శిశిరా, సెక్సు నేరమని ఉగ్గుపాలతో నేర్పడంవలన పెళ్ళికి ముందు తప్పు చేయకూడదనే బలీయమైన భావం నాలో ఏర్పడింది. నీలాగే నేనూ మనసులో ఎన్నో కోరుకున్నాను. మనమేకాదు. ప్రతిఒక్కరూ అంతే. కాని కోరికలను అదుపులో పెట్టుకోగల మనస్థైర్యం కావాలి. అది ఆత్మవంచనే కావచ్చు. కాని పవిత్రమైన మన సంప్రదాయాలకు విలువనివ్వాలి. ఏమైతేనేమి, నిర్మొహమాటంగా, కల్మషం లేకుండా నీవు బయట పడ్డావు. నీ కోరిక ఎలాంటిదైనా నీ నిజాయితీ నాకు నచ్చింది. నీ ధైర్యాన్ని అభినందిస్తున్నాను. నీ మాటలవలన నీ కార్యసాధనకు తొలిసారిగా నన్నే ఎంచుకున్నావని తెలిసింది. ఇంతవరకూ పవిత్రంగా వున్నావని మనసారా నమ్ముతున్నాను. పెళ్ళయ్యాక పవిత్రంగా వుండాలన్న నీ ఖచ్చితమైన అభిప్రాయం నాలో కలిగే అనుమానాలను పటాపంచలు చేసింది.



కట్నం

వియ్యంకుడి చేతులు పుచ్చుకుంటూ అన్నాడు కుటుంబరావ్—

"మిగతా పదివేలు 6 నెలల్లో ఇచ్చేస్తా..."

"కుదరదు..."

"ప్లీజ్ బావగారూ..."


"కుదరదంటున్నాగా! వరకట్నం చావులంటే నాకు మా చెడ్డ అసహ్యం"

'...!!?!"

—మోటూరి రార

సెక్సు గురించి తెలుసుకోవాలనుకున్న నీ తాపత్రయం నీలో వెర్రితలలు వేసి ఇలా బరితెగించేలా చేసింది. నీ పరిస్థితి అర్థం చేసుకున్నాను. నీతో చేయికలపడానికి నాకభ్యంతరం లేదు.

థాంక్యూ హేమంత్, థాంక్యూ నా మనసు విప్పిచెప్పినా, నన్ను తప్పుగా అంచనా వేయక నీవైనా మంచి మనసుతో లోతుగా నన్నర్థం చేసుకుని నా మెడలో తాళికట్టడానికి అంగీకరించిన నీ సంస్కారానికి, మంచితనానికి సహృదయతకు ఎలా కృతజ్ఞతలు చెప్పుకోవాలో తెలీటంలేదు. నా కళ్ళనుండి జాలువారే ఈ ఆనందభాష్పాలతో నీ కాళ్ళు కడగడం మినహా నేనింకేమీ చేయలేను. మనిషిలో మనిషివి నీవు.



డిజైన్: ఎ.హైమ వతి (నందివెలుగు)